

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 44 | కర్నూలు | శనివారం 08 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# వైఎస్ వివేకా వాచ్‌మెన్ హత్యపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

### జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్న సిఎం చంద్రబాబు

### సాక్షులు వరుసగా చనిపోవడం వెనక కుట్ర ఉందన్న అనుమానం



అమరావతి,మార్చి7(శ్రీచక్ర) : వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని ప్రస్తావనకు వచ్చింది. 2019, మార్చి 15వ తేదీ తెల్లవారుజామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి.. తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో.. ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగిన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని మీడియాలో ప్రకటించారు. అంతేకాదు.. ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే.. ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది. ఆ క్రమంలో ఆమెతోపాటు తన తల్లి, వైఎస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసు సీబీఐ చేతిలోకి వెళ్లింది.



# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

### మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ

గాంధీనగర్,మార్చి7:(శ్రీచక్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బంది తో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉ ంటారని మంత్రి తెలిపా రు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.



# రెస్ట్ తీసుకుంటారా..సస్పెండ్ చేయించమంటారా ?

### మంత్రి నిమ్మలతో లోకేశ్ ఆసక్తికర సంభాషణ




అమరావతి,మార్చి7(శ్రీచక్ర) ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సెలైన్ బాటిల్ చేతికి పెట్టినప్పుడు వినియోగించే కాన్యులాతో ఆయన సభకు వచ్చారు. ఈక్రమంలో మంత్రి నారా లోకేశ్ ఆయనతో సరదాగా మాట్లాడారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే సస్పెండ్ చేయిస్తానని చమత్కరించారు. విశ్రాంతి తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని వ్యాఖ్యానించారు. నిన్నటితో పోలిస్తే.. ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది అని నిమ్మల బదులిచ్చారు. ఆరోగ్యం సహకరించడం తోనే అసెంబ్లీకి వచ్చానని పేర్కొన్నారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు మంత్రి లోకేశ్ సూచించారు. ఆయన విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్‌ను కోరారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే.. సస్పెండ్ చేస్తా అని మంత్రి నిమ్మల రామానాయుడును ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ సరదాగా అన్నారు. రెస్ట్ తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని నిమ్మలను అడిగారు. అన్నా.. కొంచెం రెస్టు తీసుకోండి అంటూ నిమ్మలకు లోకేశ్ సూచించారు. మంత్రి నిమ్మల అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. మీకు నిత్యం కళ్లెదుట పోలవరం ప్రాజెక్ట్.. నాకు ఏమో పాఠశాలల అభివృద్ధి కనిపిస్తుంటుంది. మీరు రెస్ట్ తీసుకోకోకుంటే మీకు యాపిల్ వాచ్ కొనిచ్చి.. మీ స్లీపింగ్ టైం వాచ్ చేపిస్తా' అని మంత్రి నిమ్మల రామానాయుడుతో మినిస్టర్ నారా లోకేశ్ సరదాగా అన్నారు. 'నిన్నటితో పోలిస్తే ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది. ఆరోగ్యం సహకరించడంతోనే అసెంబ్లీకి వచ్చా' అని నిమ్మల బదులిచ్చారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు లోకేశ్ సూచించారు.

# మద్యనిషేధంపై మాట్లాడే హక్కు మీకెక్కడిది

### కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన చరిత్ర మీది

### మండలిలో ఎదురుదాడికి దిగిన మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి,మార్చి7(ఆర్ఎన్ఎ): మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని, జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారన్నారు. బెల్టు దుకాణాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం అని తెలిపారు. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేమని, ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ అని మంత్రి పేర్కొన్నారు. శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు.'గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ తాగి చాలామంది చనిపోయారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారు. గతంలో మధ్య నిషేధంపై మీ నాయకుడితో మాట్లాడారా?. మద్యంపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. మద్యపాన నిషేదం చేస్తామని చెప్పి చేశారా?. దశల వారీగా మారుస్తామన్నారు? మార్చారా?. మద్యం షాపులు తాకట్టు పెట్టి అప్పులు కూడా తెచ్చారు. బెల్టు దుకాణాలపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేము.. ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ' అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.త ప్రభుత్వంలో 66,967 బెల్టు షాపులు ఉండేవని ఆయన చెప్పారు. మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైకాపా నేతలకు లేదన్నారు. గతంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై దర్యాప్తు జరుగుతోంది' అని కొల్లు రవీంద్ర చెప్పారు.

# టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు

### విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తాం

### అసెంబ్లీలో సభ్యులకు మంత్రి నారాయణ సమాధానం



అమరావతి,మార్చి7(శ్రీచక్ర) : గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని మంత్రి నారాయణ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. ఈ బాండ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తామన్నారు. వాటి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయి. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉంటే.. రూ.754 కోట్లకు బాండ్లు ఇచ్చారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. ప్రస్తుతం 965 టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు నెలల్లోపు వీటి అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తాం' అని నారాయణ తెలిపారు. విశాఖలో టీడీఆర్ _ సభ్యులు అడిగిన ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగా యని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు. రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు.

# విపక్ష హోదా వైకాపా హక్కు

### అది కావాలంటే జనసేన కూటమి నుంచి వైదొగాలి

### బాబు సంపద సృష్టి గాలి మాటలు

### మీడియా పాయింట్ వద్ద బొత్స ఘాటు విమర్శలు



అమరావతి,మార్చి7(శ్రీచక్ర) : ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బ్జడెల్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. రూ.322 కోట్ల బ్జడెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ ఆఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేక పోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు..

# సంపాదకీయం

## మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్దం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

# జానారెడ్డికి కీలక పదవి..

నల్గొండ, మార్చి 7,(శ్రీచక్ర) ) పెద్దలు జానారెడ్డికి.. ప్రభుత్వంలో పెద్ద పదవి దక్కబోతుందా అంటే.. అవుననే సమాధానమే అన్నిచోట్లా వస్తోంది. దీనికి జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ కావడమే కారణంగా చూపిస్తున్నాయ్ గాంధీభవన్ వర్గాలు. కేబినెట్‌లోని కొందరు తన మాట వినడం లేదని.. సహకారం లేదని.. బహిరంగంగానే కామెంట్ చేసిన రేవంత్.. పార్టీలో, ప్రభుత్వంలో తనకో పెద్ద దిక్కు కావాలని అనుకుంటున్నారా.. అందుకే పెద్దలు జానారెడ్డిని వ్యూహాత్మకంగా తెరపైకి తెస్తున్నారా? ఇదే నిజమైతే ఒకే కుటుంబానికి మూడు పదవులు అంటే.. కొత్త సమస్యలు తప్పవా.. ఇప్పుడిదే కాంగ్రెస్ నేతల్లో కాకరేపుతోంది..రేవంత్ ఢిల్లీ టూర్‌కు రెడీ అవుతున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు కీలక పదవులకు సంబంధించి.. హైకమాండ్‌తో చర్చలు జరిపే చాన్స్ ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇలాంటి పరిణామాల మధ్య సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి సీఎం రేవంత్ వెళ్లడం కొత్త ప్రాధాన్యత సంతరించుకుంది. జానారెడ్డితో ఆంతరంగికంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.కేబినెట్ విస్తరణతో పాటు.. పార్టీలో కీలక పదవుల అప్పగింతల వేళ.. జానారెడ్డితో రేవంత్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఐతే ఇక్కడే అసలు ట్విస్ట్ కనిపిస్తోంది. సలహాల కోసమే కాదు.. సర్‌ప్రైజ్ ప్లాన్ చేసి మరీ జానారెడ్డి ఇంటికి రేవంత్ వెళ్లారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఈ ప్రచారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమించాలని రేవంత్ నిర్ణయించారని.. దీని గురించి ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఐతే త్వరలో దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశం ఉందనే ప్రచారం




కూడా నడుస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా.. ప్రభుత్వంతో జానారెడ్డిని భాగం చేయడం వెనక రేవంత్ భారీ స్కెచ్ సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.పార్టీ మాత్రమే కాదు.. ప్రభుత్వంలోని కొందరు మంత్రుల నుంచే తనకు సహకారం లభించడం లేదని.. ఈ మధ్య పీసీసీ సర్వసభ్య సమావేశంలో రేవంత్ బహిరంగంగానే కామెంట్లు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ మీద, ప్రభుత్వం మీద పట్టు నిలుపుకోవాలంటే.. ఓ పెద్ద సపోర్టు కావాలి.. ఓ పెద్దమనిషి అండ కావాలి. అందుకే పెద్దలు జానారెడ్డికి పెద్దపదవి కట్టబెట్టేందుకు రేవంత్ రెడీ అయ్యారనే చర్చ నడుస్తోంది.జానారెడ్డిలాంటి పెద్దలు తనతో ఉంటే, తన పక్కన ఉంటే.. మరింత బలం లభించే అవకాశాలు ఉన్నాయన్నది రేవంత్ ప్లాన్ అనేది మరికొందరి అభిప్రాయం. నిజానికి పార్టీలో మిగతా సీనియర్లతో పలు సందర్భాల్లో రేవంత్‌కు గ్యాప్ ఏర్పడ్డా .. జానారెడ్డితో మాత్రం మొదటి నుంచి బంధం బలంగానే ఉంది.

పీసీసీ చీఫ్‌గా రేవంత్ నియామకంలోనూ జానారెడ్డి పాత్ర కీలకం అనే చర్చ కూడా జరిగింది.రేవంత్‌కు పదవి ఇప్పించేందుకు అధిష్టానంతో జానారెడ్డి స్వయంగా మాట్లాడారనే టాక్ కూడా అప్పట్లో విన్పించింది. ! ఐతే ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పరిస్థితుల మధ్య.. పెద్దలు జానారెడ్డి సపోర్టు రేవంత్‌కు చాలా అవసరం అనడంలో ఎలాంటి అనుమానం లేదు. అందుకే ఆయనను ప్రభుత్వంలో చేర్చి.. తన బలం పెంచుకోవాలన్నది రేవంత్ వ్యూహమనే టాక్ కూడా అప్పుడే మొదలైంది.పెద్దలు జానారెడ్డికి.. పెద్ద పదవి సంగతి ఎలా ఉన్నా.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పెట్టుకున్న నిబంధనల సంగతి ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయ్. ఒక కుటుంబానికి ఒకే పదవి అనే నిబంధన పెట్టుకున్నారు. ఐతే ఇప్పుడు జానారెడ్డికి ప్రభుత్వంలో పదవి అప్పగిస్తే.. ఆయన కుటుంబంలో ముగ్గరికి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఇప్పటికే ఆయన కుమారుల్లో ఒకరు ఎమ్మెల్యేగా ఉండగా.. మరొకరు ఎంపీగా కొనసాగుతున్నారు.జానారెడ్డికి పదవి అప్పగించాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నా.. పార్టీపరంగా ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయనే చర్చ కూడా జరుగుతోంది. ఐతే ఒక కుటుంబానికి ఒకే నిబంధన అనే నిబంధన పెట్టుకున్నా.. తెలంగాణలో అది పెద్దగా వర్కౌట్ కాలేదు. వివేక్ వెంకటస్వామి కుటుంబం నుండి ఇప్పటికే మూడు పదవులు ఉండగా?వివేక్ కేబినెట్ రేసులోనూ ఉన్నారనే టాక్ ఉంది. ఇక ఉత్తమ్ కుటుంబానికి రెండు.. కోమటిరెడ్డి ఫ్యామిలీకి రెండు.. కేకే కుటుంబం నుంచి ఇద్దరు పదవుల్లో ఉన్నారు. మరి ఇప్పుడు జానారెడ్డికి లైన్ క్లియర్ అవుతుందా.. ఆయన విషయంలో రేవంత్ ప్లాన్ వర్కౌట్ అవుతుందా?బెడిసి కొడుతుందా అన్నది చూడాలి మరి

# యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న కమలదళం

హైదరాబాద్, మార్చి 7,(శ్రీచక్ర) తెలంగాణలో బీజేపీ స్పీడ్ పెంచబోతోంది. మూడు ఎమ్మెల్సీల్లో రెండింటిలో విజయం సాధించి మూడో స్థానంపై కూడా ప్రభావం చూపింది. ఇదే జోష్ కంటిన్యూ చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలని స్కెచ్ వేస్తోంది. అందులో భాగంగానే కొత్త నినాదాన్ని అందుకుంది. ఆ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నినదిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు ప్లాన్ బీని అమలు చేస్తోంది. సేవ్ తెలంగాణ – సపోర్ట్ బీజేపీ నినాదంతో ప్రజల ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పదేళ్ల నుంచి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న సహాయం ప్రజలకు వివరించనున్నారు. ఇకపై వచ్చే ఎన్నికల అన్నింటిలో కూడా సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేయడానికి రెడీ అయింది. అధికార పార్టీని కాదని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం అంటే చిన్న విషయం కాదని బీజేపీ భావన. అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ దిశగానే పార్టీ కార్యచరణ ఉండాలని బీజేపీ అధినాయకత్వం ఆలోచన. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదు. ప్రస్తుతానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు బీజేపీ భావజాలన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యక్తికి ఆ పగ్గాలు అప్పగించాలని కూడా చూస్తోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ఇక్కడ ప్రజలకు వ్యతిరేకంగా కాంగ్రెస, బీఆర్ఎస్ తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం ఉధృతం చేయబోతున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై క్షేత్రస్థాయి నుంచే పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. ఇదే విషయాన్ని గురువారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ కిషన్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు చూపిన ఆదరణకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయాన్ని తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తున్నట్టు చెప్పిన ఆయన... బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాలకులే మారుతున్నారు తప్ప పాలన తీరు మారడం లేదని ఆయన విమర్శించారు. అందుకే ప్రజలకు



కొత్త మార్గం చూపేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని అందుకే తమ పార్టీని కూడా ప్రజల్లోకి మరింత స్పీడ్‌గా తీసుకెళ్తామన్నారు. ముందుగా సంస్థాగతంగా పార్టీ పదవులు భర్తీ వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నామని వివరించారు. ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లలే నేతలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసినా తమను ఓడించలేకపోయారని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. ఇది తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇకపై అసెంబ్లీలో, బయట ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వదిలి పెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. పసలేని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టారని కిషన్ రెడ్డి అన్నారు. అందుకే ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు. అయినా మారకుండా అదే రిపీట్ చేస్తే ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకునేందుకు బీజేపీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుందో గురువారం ప్రెస్‌మీట్‌లో కిషన్ రెడ్డి చెప్పకనే చెప్పారు. త్వరలోనే అన్ని పదవులు భర్తీ చేసి రాష్ట్ర కేడర్‌లో నయా జోష్ నింపుతారమన్నారు. ఇకపై నేతలంతా ప్రజల్లో ఉండి ప్రభుత్వాని ప్రశ్నిస్తూ వచ్చే ఎన్నికల లక్ష్యంగా పని చేయాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

## అనర్హత వేటు ప్రమాదం

హైదరాబాద్ మార్చి 7, (న్యూస్ పల్స్) తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష నేతలు అసెంబ్లీకి హాజరు కావడం లేదు. వారు రాకపోతే నిబంధనల ప్రకారం అనర్హతా వేటు వేస్తామని అధికార పార్టీలు హెచ్చరిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీలో ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గవర్నర్ ప్రసంగం రోజున ఒక్క రోజు వెళ్లారు. దాంతో హాజరు కావడం లేదన్న కారణంతో అనర్హతా వేటు పడకుండా జాగ్రత్తలు పడ్డారు. అయితే ఆ హాజరు చెల్లదంటున్నారు కానీ.. అది వేరే విషయం. ఒక్క రోజు జగన్ తన శపథాన్ని పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లి వచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా ఒక్క రోజు అసెంబ్లీకి వెళ్లాలని అనుకుంటున్నారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజున ఆయన బడ్జెట్ ప్రసంగం వినేందుకు అసెంబ్లీకి హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి గెలిచినప్పటికీ.. పార్టీ ఓడిపోవడంతో అసెంబ్లీకి రావడం లేదు. ప్రతిపక్ష నేతగా కూడా ఆయనే ఎన్నికయ్యారు. అయినా కిందపడిన కారణంగా మొదట్లో అసెంబ్లీకి రాలేదు. తర్వాత బడ్జెట్ పెడుతున్న రోజున ఒక్క రోజు అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ ప్రసంగం విని వెళ్లి పోయారు. మళ్లీ ఇప్పటి వరకూ అసెంబ్లీ వైపు రాలేదు. మరోసారి ఆయన బడ్జెట్ ప్రసంగాన్ని వినేందుకు అసెంబ్లీకి వస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం అరవై వర్కింగ్ డేస్ సభకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేయడానికి స్పీకర్ కు అధికారం ఉంటుంది. ఈ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే.. కేసీఆర్ పై అనర్హతా వేటు వేయడానికి అవకాశం లభిస్తుంది. ఉపఎన్నికలు వస్తాయా లేదా అన్న విషయాన్ని పక్కన పెడితే అసెంబ్లీకి హాజరు కాని కారణంగా అనర్హతా వేటు అనేది కేసీఆర్ ఇమేజ్ కు మచ్చలా ఉంటుంది. అందుకే బీఆర్ఎస్ వ్యూహకర్తలు ఒక్కరోజు అసెంబ్లీ అనే ఫార్ములాకు ఓటేసినట్లుగా చెబుతున్నారు. అయితే ఏపీలో వైసీపీ గవర్నర్ ప్రసంగం రోజు వెళ్లినట్లుగా కాకుండా.. బిజినెస్ డేలోనే అంటే.. సభా కార్యక్రమాలు అధికారికంగా జరుగుతున్నప్పుడే హాజరు కావాలని అనుకుంటున్నారు. ఒక్క సారి హాజరైతే..మరో అరవై రోజుల వరకూ హాజరు కాకపోయినా ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉండదు. ఈ నెలలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి.

# కాంగ్రెస్ ఓటమికి కారణం ఎవరు...

హైదరాబాద్, మార్చి 7, (న్యూస్ పల్స్) రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయంగా గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీని తోసిరాజని రెండింటిని బీజేపి తన్నుకుపోయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయంగా ఇరకాటంలో పడిందనే చెప్పాలి. అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్సీ స్థానం గెలవకపోవడం రేవంత్ సర్కార్ కు పెద్ద దెబ్బగా కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలోకి దిగినా అనుకున్న ఫలితాలు రాలేదు. సిట్టింగ్ స్థానం కోల్పోవడమే కాకుండా అది తమ బద్ద శత్రువైన బీజేపీ ఖాతాలో పడటం హస్తం నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. 15 నెలల అధికారంలో తాము అన్ని హామీలు నెరవెర్చుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తూ వచ్చింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రచారం చేసినా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. బీసీ నినాదంతో కాంగ్రెస్ లబ్ధి పొందాలని ప్రయత్నం చేసినా అది బూమ్ రాంగ్ అయింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిలుపుకున్న వైనానికి ఈ ఫలితాలు సాక్ష్యంగా ఉన్నాయి. ఉమ్మడి కరీంగనర్ – నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. హోరా హోరీ ఇద్దరి మధ్య విజయం దోబూచులాడినా, రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపుతో బీజేపి ముందుకు పోగా, కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన కొమరయ్య గెలుపొందారు. ఇలా ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు స్థానాలను బీజేపీ గెల్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిందని చెప్పాలి. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రెండు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికల బరి నుండి తప్పుకుంది. దీంతో రెండు జాతీయ పార్టీలు గెలుపు కోసం తీవ్రంగా పని చేశాయి. కరీంనగర్ – నిజామాబాద్– ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అంటే అక్కడి పట్టభద్రుల తీర్పుగా ఈ ఎన్నికల ఫలితాన్ని చూడాల్సి ఉంది. అంతే కాకుండా ఇది నేరుగా రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్– బీజేపీలు పోటీ పడుతున్నాయి. తమకు బలం లేని చోట మిత్రపక్షాల కూటములతో పోటీ పడుతున్నాయి. అయితే ఇక్కడి ఎన్నికల్లో రెండు పార్టీలు నేరుగా పోటీ పడటంతో అటు కాంగ్రెస్ సర్కార్ , ఇటు బీజేపీ రెండు చాలా ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకున్నాయి. బీజేపీ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకుని పని చేశారు. అటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రులు, అధికార పార్టీఎమ్మెల్యేలు అదే రీతిలో ప్రచారం చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెల్చుకోవడంతో బీజేపీలో జోష్ పెరిగింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ట్రాయంగిల్ పోటీని ఎదుర్కొన్న కాషాయం పార్టీ 8 అసెంబ్లీ స్థానాలను, 8 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో జరిగిన ఎమ్మెల్సీ పోరులో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండు బీజేపీ ఖాతాలో పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని చట్ట సభల్లో కాషాయ పార్టీకి పది మంది సంఖ్యా బలం అంటే రెండు అంకెల స్కోరు కు చేరడం విశేషం. ఓవరాల్ గా 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, మరో ఆరుగురు ఎంపీలు, ఒక రాజ్య సభ సభ్యుడు , తాజాగా ఇద్దరు ఎమ్మెల్సీల బలం బీజేపీది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపుతో కమలం పార్టీ ఉత్తర తెలంగాణలో తన బలాన్ని సుస్థిరం చేసుకుందనే చెప్పాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమల నాథులు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఒక్క స్థానం గెలవలేకపోయింది. బీఆర్ఎస్ కు తమ విజయాలతో చెక్ పెట్టడం ద్వారా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ నేతలు చెప్పుకునే పరిస్థితి కల్పించారు. స్థానిక సంస్థల్లోను కమలంను వికసింపజేస్తే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అధికార పీఠమేనని పార్టీ నేతలు చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పటికే కేంద్రంలోని ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు వ్యూహాలు రచిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే బీజేపీ రాష్ట్ర పార్టీకి కొత్త సారధి నియమితుడవుతాడని కమలం సీనియర్లు చెబుతున్నారు. ఈ విజయం ఇచ్చిన జోష్ తో రానున్న రోజుల్లో బీజేపీ అధికార పీఠం దక్కించుకునే దిశగా సాగుతుందని చెప్పక తప్పదు.ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ కుల గణన పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం కూడా పార్టీకి నష్టం చేకూర్చింది.

# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పాస్ కావాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**నగరంలోని ఎస్ఎపి క్యాంప్ నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టిప్స్ నేర్పించిన కలెక్టర్**

కర్నూలు, మార్చి 07 (శ్రీచక్ర): ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పాస్ కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులను ప్రోత్సహించారు. శుక్రవారం స్థానిక ఎస్ఎపి క్యాంప్ లోని నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం తో పాటు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడి గా మారి విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టిప్స్ నేర్పించారు. తొలుత కలెక్టర్ పదవ తరగతి గదిలో గణితం బోధిస్తున్న సబ్జెక్ట్ టీచర్ తో మాట్లాడారు..పదవ తరగతి విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎంతమంది హాజరయ్యారు, ఎంతమంది ఆ అయ్యారు అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని అడిగి తెలుసుకున్నారు... పబ్లిక్ పరీక్షల్లో మ్యాథ్స్ సబ్జెక్టు లో ఏ విధంగా గుర్తు పెట్టుకోవాలి? మ్యాథ్స్ లో సమస్యలను ఏ విధంగా సులభంగా పరిష్కరించాలో చిట్కాలు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని ఆరా తీశారు.... విద్యార్థుల్లో కొంతమంది స్లో లెర్నర్స్ ఉంటారని, అలాంటి విద్యార్థులకు మ్యాథ్స్ సులువుగా అర్థం అయ్యేలా బోధించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు..గణితంలో ఒక సమస్యను తీసుకొని, ఏ విధంగా పరిష్కరించాలని కలెక్టర్ ఒక విద్యార్థితో పానెల్ బోర్డ్ మీద చేయించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా పదవ తరగతి విద్యార్థులకు ఏ విధంగా గుర్తుపెట్టుకోవాలో స్వయంగా విద్యార్థులకు బోధించారు.. గణిత సమస్యలను పార్ట్ లుగా విభజించుకుని, పరిష్కరించినట్లయితే సమాధానం చాలా బాగా గుర్తుంటుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.. విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని, అందరూ బాగా చదువుకుని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.. అదే విధంగా ఇంటర్, బి.టెక్ లేదా డిగ్రీ లను కష్టపడి బాగా చదివి, మంచి ఉద్యోగం సాధించాలని కలెక్టర్ సూచించారు..తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఎంతమంది టీచర్లు ఉన్నారు ?? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు.. వర్చువల్ విధానం ద్వారా పాఠాల బోధనను బాగా వినియోగించుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ కి సూచించారు.. పాఠశాల ఆవరణంలో శుభ్రత మెయింటెయిన్ చేయాలని, ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛతా దివస్ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల ఆవరణం మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనంను కలెక్టర్ తనిఖీ చేశారు. అన్నం వండడానికి ఫిల్టర్ వాటర్ ను వినియోగించాలని, అందువల్ల అన్నం నాణ్యతగా ఉంటుందని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.. గుడ్లను పరిశీలించి, గుడ్ల సైజు చిన్నగా ఉండట్టి గుడ్లను సప్లై చేస్తున్న సంబంధిత ఏజెన్సీ కి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఫోన్ చేసి డీఈఓ ను ఆదేశించారు.. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటరెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఐటిసి పొగాకు కంపెనీ గోడౌన్ ను సందర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కల్లూరు, మార్చి 7 (శ్రీచక్ర): ఓర్వకల్ లోని ఐటీసీ పొగాకు కంపెనీ గోడౌన్ సందర్శించి శుక్రవారం రైతుల పడుతున్న కష్టాలను గిట్టుబాటు ధరను అడిగి తెలుసుకున్న అనంతరం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు అలాగే రైతులకు కనీస వసతులు కల్పించాలని అధికారులను కోరిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మిదివేముల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, వెంగన్న, మహేశ్వర్ రెడ్డి,శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవు

**కలెక్టరేట్ లో షి బాక్స్ ఏర్పాటు వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



కర్నూలు మార్చి 07 (శ్రీచక్ర): పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకుగురి చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఏపీజేఏసీ అమరావతి, కర్నూలు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగాకలెక్టరేట్‌లోఏర్పాటుచేసినషిబాక్స్‌నుజిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగులు బహిరంగంగా చెప్పలేని సమక్షంలో షీ బాక్స్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు.. వేధింపులకు గురిచేసే వారిపై చర్యలుచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోజాయింట్‌కలెక్టర్‌డాక్టర్‌బినవ్యడిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం, ఏపీ జాక్ అమరావతి జిల్లా అధ్యక్షులు .కె.వై.కృష్ణ మరియు మహిళా విభాగం ఛైర్‌పర్సన్ సహెరా బాను, శివ పార్వతి, అప్రసా ఉపాధ్యక్షులు ఒ ఏపీ జాక్ అమరావతి సహఅధ్యక్షులు, పద్మావతి, జిఎస్ అమరావతి మహిళా విభాగం, మహిళలు ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు .

## హసన్ బాధ సచివాలయంలో దరఖాస్తులు స్వీకరణ

రామచంద్రపురం, మార్చి 7శ్రీచక్ర)మంత్రి వాసంశెట్టి సుభాష్ , రాష్ట్ర గృహ నిర్మాణ ఆదేశానుసారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ 2.0 పథకంలో భాగంగా అర్హత కలిగిన లబ్ధిదారులనుండి గృహ నిర్మాణం చేపట్టేందుకునేందుకు లోన్లు నిమిత్తం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో సచివాలయం సిబ్బంది సహకారంతో దరఖాస్తులు స్వీకరించారు.దీంతో అర్హత కలిగిన గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఈసంధర్భంగా గ్రామస్థులకు సూచించారు.అలాగే ఇక్కడ స్వీకరించిన దరఖాస్తులు అన్నీ సంబంధింత అదికారులకు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకూడదు

**సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీరు సమృద్ధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మార్చి 07 (శ్రీచక్ర): వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆదేశించారు. శుక్రవారం కర్నూలు నగర శివార్ల లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉంది? సుంకేసుల నుండి నీటిని డ్రా చేసుకుంటున్నారా?సుంకేసులలో ఎన్ని టీఎంసీల నీటి లభ్యత ఉంది? నీటి ఎద్దడి లేకుండా తగినంత నీరు ఉందా ?అని కలెక్టర్ కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆరా తీశారు... జిల్లాలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 200 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ప్రస్తుతానికి సుంకేసులలో 0.8 టిఎంసి ల నీటి లభ్యత ఉందని, సుంకేసుల నుండి నీటిని కూడా డ్రా చేసుకుంటున్నామని కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.. నీటి సమస్య ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ శేషసాయి, డిఈ నరేష్, డిఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ చేసిన 600 రూ.1 కోటి 20 లక్షల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత


**జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం**
**పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర): శుక్రవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 600 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. శుక్రవారం కర్నూలు పోలీసులు 600 ( విలువ రూ. 1 కోటి 20 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు రైల్వేస్టేషన్లు, జాతరలలో , స్కూల్స్, కళాశాలలో మొబైల్స్ ను పోగోట్టుకుంటున్నారన్నారు. మహరాష్ట్ర, తమిళనాడు, చెన్నై, హైదరాబాద్ , పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు.ప్రతి రోజూ ప్రతి పని లో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు. మొబైల్ లో మనకు సంబంధించిన పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కి వెళ్ళి పోగోట్టుకున్న మొబైల్ ఐ ఎం ఈ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సెల్ ఫోన్ పొగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గారికి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 1) చిన్న అజ్జీ ? ఒంగోలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కబోతుంటే తెలియని వ్యక్తులు నా మొబైల్ ను దొంగలించారు. 2023 జూన్ లో మొబైల్ పోయింది. జిల్లా ఎస్పీ గారు భాధ్యతలు చేపట్టిన నెల వ్యవధిలోనే మొబైల్స్ రికవరీ చేయడం , నా ఫోన్ గుంటూరులో దొరకడం నాకు, నా భార్యకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు2) నజీషాబ్ ? కౌతాళం కౌతాళం, కామవరం గ్రామంలో రైతు పని చేస్తున్నాను. కౌతాళంలో బయటకు వెళ్ళి షాపింగ్ చేసే టప్పుడు ఫిబ్రవరి 2023లో మొబైల్ పోయింది. జిల్లా ఎస్పీ గారు భాధ్యతలు చేపట్టిన నెల వ్యవధిలోనే 600 మొబైల్స్ రికవరీ చేయడం , నా మొబైల్ ఫోన్ కర్ణాటకలో దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు3) రామకృష్ణ ? పంచలింగాల నేను వ్యవసాయం చేస్తున్నాను. 2 సంవత్సరాల క్రితం మొబైల్ పోయింది. నా మొబైల్ హైదరబాద్ లో దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. 4) సురేష్ రెడ్డి ? కర్నూలునేను కర్నూలు టౌన్ లోకి వెళ్ళినప్పుడు కర్నూలు , బళ్ళారి చౌరస్తా దగ్గర మొబైల్ పోయింది. నా మొబైల్ తమిళనాడులో రికవరీ అయింది. నా మొబైల్ దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. 5) ముఖేష్ ? మిద్దూరు. నేను బి. టెక్ చదువుతున్నాను. ఆదోనిలో జాతరకు వెళ్ళినప్పుడు నా మొబైల్ పోయింది. నాకు ఫోన్ పే యుపిఐ యాప్ ఎంతో అవసరం ఉండేదని, నా మొబైల్ మహరాష్ట్రలో రికవరీ కావడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాటికాపర్ల సమస్యలను పరిష్కరించండి




మంత్రాలయం, మార్చి 7(శ్రీచక్ర) : మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న కాటికాపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్ రామకృష్ణారెడ్డి ని ఆ సంఘం నాయకులు జి. సురేష్ మారెప్ప లు కలసి కరపత్రం అందజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్మశానాల్లో గుంతలు తీసి పూడ్చడం, కాల్చడం చేసే కాపర్లను నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని కోరారు. వల్లకాటి బతుకులు మార్చాలని అన్ని వృత్తులను గుర్తించి సహకారం అందిస్తున్న ప్రభుత్వం, ఎవరు చచ్చినా కూడా భుజాలను ఎత్తుకొని మోసి గుంత తీసి పూడుస్తూ, కర్రలు పేర్చి కాలుస్తున్న కాటి కాపారులు ఎందుకు గుర్తుకు రావడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్మశానాల్లో కాటికాపర్లుగా పని చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని, ఉపాధి వయసు నిండిన వారందరికీ ఎనిమిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, మా పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలని, రెండు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని, గ్రామంలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, స్మశానాలు కబ్జాలకు గురికాకుండగా అక్రమ దారుల నుండి కాపాడాలని, జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళితపేటకు రెండు ఎకరాలు శ్మశాన స్థలం కేటాయించాలని, శశానానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి బోరు వేయించి షెడ్డు నిర్మించాలని కోరారు. కాటికాపర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 11వ తేదీ జరగబోయే మహాధర్నాను అధిక సంఖ్యలో కాటికాపర్లందరూ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు,అనిల్, దేవిపుత్ర ,చెట్నిహల్లి గ్రామ కాటికాపర్లు విజయ్ ఏసు బాబు యాకోబు డేవిడ్ బద్రి, మాధవరం కాటికాపర్లను ఇస్సాకు వీరేష్ చిన్న తిక్కన్న హనుమంతు అశోక్ ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల న్యాయ విజ్ఞాన సదస్సు



కర్నూల్ లీగల్, మార్చ్ 7 (శ్రీ చక్ర ): జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్.ఏ.పీ క్యాంపు లోని కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ మహిళల హక్కులు, సాధికారత, సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటానికి గుర్తుగా మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ కమండెంట్ మహబూబ్ బాషా, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటరెడ్డి, ఎం.సుగుణమ్మ, ఏ.మేరీ సరోజ, బి.లక్ష్మి దేవి, ఆర్. ఎస్. చంద్రకళ దేవి, మంజుల రాణి, నాగలక్ష్మి, కుమార్, అధిక విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు సీఎం పురస్కారాన్ని అందుకోనున్న కూరేసి.లక్ష్మి ఉత్తమ ఎస్ హెచ్ జి పొదుపు సభ్యురాలుగా ఎంపిక



కోట మార్చి 7 (శ్రీచక్ర) : ప్రస్తుత రోజుల్లో మహిళలు దాదాపు అన్ని రంగాలలో రాణిస్తున్నారు.వారు వైద్యులు, ఇంజనీర్లు,న్యాయవాదులు, ఉపాధ్యాయులు,రాజకీయ నాయకులు, నిర్వాహకులు,పోలీసు అధికారులు, నిపుణులు,సాయుధ దళాలలో చేరడం, వ్యవస్థాపకులుగా మారుతున్నారు.వారి ఆలోచనలు,ఆలోచనా విధానం,పని,విలువల వ్యవస్థ నిస్సందేహంగా మంచి కుటుంబం, సమాజం,దేశం యొక్క వేగవంతమైన అభివృద్ధికి దారితీస్తాయి కాబట్టి దేశ నిర్మాణానికి సమాచారం ఉన్న మహిళలు చాలా అవసరం.అయితే ఈ సందర్భంగా కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన పొదుపు సభ్యురాలు కూరేసి.లక్ష్మి ఈనెల 8వ తేదీ(శనివారం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఐదు లక్షల రూపాయల చెక్కును అందుకోవడం జరుగుతుందని కోట వెలుగు కార్యాలయం అసిస్టెంట్ ప్రాజెక్ట వేనేజర్ అనీలా తెలిపారు.అనంతరం వెలుగు ఏపిఎం అనీలా మాట్లాడుతూ కోట మండలంలో పొదుపు మహిళలు ఆర్థికంగా ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అందించే రుణాలను వృధా చేయకుండా ఆర్థికంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండే విధంగా చైతన్యవంతం కావాలని పిలుపునిస్తున్నారు.అందులో భాగంగానే కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన కూరేసి.లక్ష్మి మొదట్లో పొదుపు నుండి 5000 రూపాయలను తీసుకుని దాన్ని వృధా చేయకుండా కుటుంబ పోషణ కొరకు పలు రకాల వ్యాపార నిమిత్తం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ మరలా దప దపాలుగా పొదుపు నుండి పొందిన రుణాల ద్వారా దుకాణాన్ని ఏర్పాటు చేసి అత్యధిక స్థాయిలో ఆదాయాన్ని పొందుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం పొదుపు సభ్యురాలు కూరేసి.లక్ష్మి మండలంలో ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలిచారు.మొదట్లో చాలా కష్టపడ్డానని ప్రస్తుతం నెలసరి ఆదాయంలో సంతృప్తిని ఇస్తుందని కూరేసి.లక్ష్మి చెప్తున్నారు.తమ వ్యాపారంలో రోజు వారి,నెలసరి, సంవత్సర ఆదాయంలో అత్యధికంగా ఆదాయం రావడంతో (ప్రోత్సాహంలో భాగంగా) వ్యాపారంలో రాబడిని గుర్తించి మరలా ఐదు లక్షల రూపాయల చెక్కును అందుకోబోతున్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.పొదుపు రుణాలను వృధా చేయకుండా ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటు కావాలని తోటి పొదుపు సభ్యులకు సలహాలు ఇస్తున్నారు.

## జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం



భీమవరం మార్చి 7(శ్రీ చక్ర ) జిల్లా రవాణా శాఖ అధికారి టి. ఉమా మహేశ్వర రావు ఆ శాఖ లో పని చేయుచున్న మహిళా ఉద్యోగులు ఏవో కే. ధన లక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, వి కమలా చౌదరి, సీనియర్ అసిస్టెంట్, ఎం హనుమ లక్ష్మి, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్, వి పూర్ణ లతా, జె ఏ ; రామాయమ్మ లను శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మహిళా లను గౌరవించడం మన సంప్రదాయం అని అలాగే మహిళా దరఖాస్తు దారులను మర్యాద పూర్వకముగా మాట్లాడి వారి కి తగిన సేవలను అందించాలని తెలియచేసారు.పరిపాలన అధికారిణి కే. ధన లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యాలయం లో మహిళా ఉద్యోగినులకు తగిన గౌరవం మరియు ఆదరణ లభిస్తుందని కృతజ్ఞతలు తెలియచేసారు. ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి సహాయ వాహన తనిఖీ అధికారిణి మాట్లాడుతూ ఈ శాఖ లో మహిళా ఉద్యోగినులకు పురుషులతో సమానంగా ప్రాధాన్యత ఇస్తున్నారు అని హర్షం వ్యక్తం చేసారు.మిగిలిన మహిళా ఉద్యోగినులు మాట్లాడుతూ జరిగిన సత్కారమునకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## డాక్టర్ డి.ఆర్.స్వర్ణ లతకు " విశిష్ట మహిళా సేవా పురస్కారం"

భీమవరం మార్చి 7( శ్రీచక్ర ) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 2025 సందర్భంగా శుక్రవారం "గౌరవ మహిళా పురస్కారం " లలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సాంస్కృతిక వికాస్ భవనం భీమవరం లో కృప ఒ సహాయ సొసైటీ ఆధ్వర్యంలో విస్సాకోడేరు సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ డి.ఆర్ స్వర్ణలతకు "విశిష్ట మహిళా సేవా పురస్కారం" ను. ఏ.పీ. ఎ.స్సీ కార్పొరేషన్ జనం ల్ మేనేజర్ విజయవాడ కే. కృష్ణవేణి ,అనేక మంది మహిళ అధికారుల చేతుల మీదుగా సత్కరించడం జరిగినది



# అన్నీ రంగాల్లో మహిళల అభివృద్దే సీఎం ధ్యేయం

**పొదుపు సంఘాల సభ్యులకు మోడరన్ ప్రోగ్రామ్ లపై అవగాహన కలిగేలా ఏర్పాట్లు వెలుగు ఏపీఎం అనీలా వెల్లడి**

కోట మార్చి 7 (శ్రీచక్ర) : అన్నీ రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ధ్యేయమని కోట వెలుగు కార్యాలయం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అనీలా అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అనీలా మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితంగా కాకుండా అన్నీ రంగాల్లో నైపుణ్యత కలిగి వారి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను పెంపొందించుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో అన్నీ గ్రామాలకు చేరి గ్రూపు సభ్యులను ఒక చోటకు చేర్చి అన్ని విషయాల పట్ల ఎప్పటికప్పుడు ప్రోత్సాహాన్ని కల్పిస్తూ ముందుకు తీసుకెళుతున్నామన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అందించే పలు రకాల ఉపాధిల్లో భాగంగా ఫోన్ యాప్ ల ద్వారా ఇంటి నుండే అన్ని వస్తువులను విక్రయించుకునే విధంగా ఏర్పాట్లను సన్నద్ధం చేస్తున్నారన్నారు.జిల్లాలోని లక్షల మంది పొదుపు మహిళలు వారి వారి ఉత్పత్తులను ఆన్లైన్ చేసే విధంగా ఏర్పాటు చేసి ఉందని,అదేవిధంగా ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ తోడ్పాటుతో వినియోగదారులు అవసరమైన వస్తువులు,ఉత్పత్తులు, ఆన్లైన్ వేదికగా విక్రయాలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని తెలిపారు.అంతేకాకుండా డైరీ,తేనె, మిల్లెట్స్,కూరగాయలు,చెక్క బొమ్మలు, ఎంబ్రాయిడరీ దుస్తులు,జనపనార బ్యాగులు,తదితర వాటిని ఈ కామర్స్ వేదికపై తీసుకురావడం జరుగుతుందన్నారు.పొదుపు సంఘాల్లో ప్రతి ఒక్క మహిళకు అక్షర జ్ఞానంతో పాటు డిజిటల్ జ్ఞానం కూడా ఎంతో అవసరమన్నారు.పదిమంది అభ్యాసకులకు ఒక కేంద్రం చొప్పున



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొదుపు సంఘాల యొక్క బ్యాంకు లావాదేవిలకు సంబంధించి సభ్యులు తెలుసుకోవడం ముఖ్యమన్నారు.అందులో భాగంగా రుణాల యొక్క కాల పరిమితి, చెల్లించాల్సిన వడ్డీ,నెల వారి,తదితర అంశాలపై,బ్యాంకుల్లో నగదు జమ చేయడం,ఖాతాలు సరి చూసుకోవడం, దరఖాస్తులు రాయడం లాంటి వాటిపై అవగాహన కలిగిస్తున్నామన్నారు. పొదుపు సంఘాల సభ్యులు ఇతరుల మీద ఆధారపడకుండా స్వతహాగా వారికి వారే విషయాలను సమగ్రంగా తెలుసుకునేలా ఉల్లాస్ కార్యక్రమం యొక్క విధి విధానాలను వివరిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళలు అందరకి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పారు.

# విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలన్నదే తమ లక్ష్యం



కోట మార్చి 7 (శ్రీచక్ర) : ప్రతి విద్యార్థి నెల పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలన్నదే తమ ఉద్దేశమని కోట ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ టి.ఉషారాణి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఎస్సీ హాస్టల్ పరిధిలో ప్రజాశక్తితో మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో చదువుకునే పిల్లలతో కలిసి మెలిసి స్నేహభావంతో ఉంటే విద్యార్థులకు ఉండే అంతర్గత లోపాలు తొలగించుకునే అవకాశాలు ఉంటాయన్నారు.అలాంటప్పుడు విద్యార్థినీల్లో ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా విద్యాభ్యాసంలో మంచి ఉత్తీర్ణత సంపాదించుకుంటారని చెప్తున్నారు.అదేవిధంగా వసతిగృహం యొక్క వాతావరణం,పరిసరాలు కూడా సక్రమంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతిరోజు వసతి గృహంలో విద్యార్థినులపై పర్యవేక్షణ ఉంటుందన్నారు.విద్యార్థినీలకు అన్నీ సౌకర్యాలను కల్పిస్తూ చదువుపై ఆసక్తి పెంచుకునే విధంగా మోటివేషన్ చేస్తున్నామన్నారు.పలు ప్రాంతాల నుండి హాస్టల్లో చేరిన విద్యార్థుల పట్ల ప్రేమ, అభిమానం,వాత్సల్యం చూపడం జరుగుతుందన్నారు .ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్యం పట్ల వారి యొక్క స్థితిగతులను అంతర్గతంగా పరిశీలన ఉంటుందన్నారు.ఉదయం నిద్ర లేవగానే,మరలా రాత్రి స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేసి అన్నీ సబ్జెక్టు లను చదువుకునే విధంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు.అదేవిధం గా హాస్టల్ లో త్రాగునీరు,మూత్రశాలలు,గదులు, చుట్టూ ప్రహరీగోడ లాంటి సదుపాయాలు కూడా సక్రమంగా ఉండేలా



చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థినీలకు మంచి పౌష్టికాహారం అందిస్తూ వ్యక్తిగత విషయాల పట్ల ప్రతిఒక్కరూ ముందుస్తూ అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినీలకు తెలియజేస్తూ ఉంటామ న్నారు.ప్రథమంగా 2005 సంవత్సరంలో మహమ్మదాపురం బాలికల హాస్టల్ లో జాయిన్ అయ్యానని తెలిపారు.అనంతరం కలువాయి, పొదలకూరు,చిట్టేడు ప్రాంతాల్లో వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం కోట ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చికెన్ ను నిర్భయంగా తీసుకోవచ్చు...

**ఎటువంటి అపోహలు నమ్మకండి**
**జిల్లాలో ఎటువంటి బర్డ్ ఫ్లూ లేదు : కలెక్టర్ ఆనంద్**
**చికెన్ మేళాను ప్రారంభించిన కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్**
**నెల్లూరు విఆర్సీ మైదానంలో చికెన్ ఒ ఎగ్ మేళాకు విశేష స్పందన**



శ్రీచక్ర ప్రతినిధి నెలూరు, మార్చి 7జిలా ప్రజలందరూ కూడా [redacted]



పటిష్ట చర్యలు తీసుకునేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రతిరోజు జిమ్ కు వెళ్లే అలవాటు ఉన్న తాను మంచి పోషకాలు, శక్తి కోసం ఎటువంటి అపోహలకు తావు లేకుండా చికెన్ ను తీసుకుంటున్నట్లు తన వ్యక్తిగత అభిప్రాయాన్ని ప్రజలతో పంచుకున్నారు. పౌల్ట్రీ పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తిగల వారు ముందుకు వస్తే పీఎంఈజీపి పథకం ద్వారా, బ్యాంకుల ద్వారా సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. మంచి పోషక విలువలు గల చికెన్ వంటకాలు, కోడిగుడ్లను ప్రజలందరూ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, డీడీలు సోమయ్య, పివి సురేష్, నాగమణి, పౌల్ట్రీ అసోసియేషన్ నిర్వాహకులు, ప్రముఖులు రమేష్ బాబు, గోపాలకృష్ణ, ప్రణీత్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఆదినారాయణ, రాఘవరావు, బలరామ నాయుడు, అమరావతి కృష్ణారెడ్డి, ఎం ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు: మార్చి 7అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం కస్తూర్బా కళాక్షేత్రంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా కస్తూర్బా కళాక్షేత్రంలో మహిళల కోసం పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవం ప్రారంభమవుతుం దని, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ,మహిళ సంఘాలు, పొదుపు సంఘాలు ,మహిళలు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలను, పొదుపు సంఘాల మహిళలను సత్కరించడం జరుగుతుందని, పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, వివిధ పథకాల కింద ఆస్తుల పంపిణీ ,ప్రొసీడింగ్స్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ కు మరో అవకాశం.- ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

భీమవరం మార్చి 7( శ్రీచక్ర)బాలల సంరక్షణ కేంద్రాలు నడుపుతున్న సంస్థలు, వ్యక్తులు, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 మరియు సవరించబడిన చట్టం 2021 లోని సెక్షన్ 41 ప్రకారం మరియు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) నిబంధనలు 2016, సవరించబడిన నిబంధనలు 2022 లోని నిబంధన 21 ప్రకారం, 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కొరకు, 'చట్టంతోవిభేదించబడిన పిల్లల' కొరకు, పూర్తిగాకానీ, పాక్షికంగాగాని, ప్రభుత్వంచేతగాని, ప్రభుత్వేతరసంస్థల చేతగాని, కేంద్రప్రభుత్వం నుండి లేదా రాష్ట్రప్రభుత్వం నుండి నిధులు పొందడంద్వారా కానీ, ప్రభుత్వనిధులు లేకుండాకానీ, నడుపబడుతున్న బాలసంరక్షణ కేంద్రాలన్నీ, ఇతర ఏదైనా చట్టం క్రింద లైసెన్సు తీసుకున్నప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , ప్రాంతీయ పరీవీక్షణ తనిఖీ అధికారి, విజయవాడ, ఎన్టిఆర్ జిల్లా, సిహెచ్ వెంకటరత్ రాజు, పశ్చిమగోదావరి జిల్లా బాలల సంరక్షణ అధికారి, భీమవరం, ఆర్ రాజేష్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంచాలకులు, బాలల సంక్షేమము సంస్కరణలసేవల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు.అయితే బాలల సంరక్షణ కేంద్రాలు నడుపుచున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ప్రకటన తమ దృష్టికి రానందున రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకొనుటకుగాను మరికొంత సమయం ఇవ్వమని కొందరు వ్యక్తులు సంస్థలు కోరినందున వారి విజ్ఞప్తి మేరకు సంచాలకులు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ వారు రిజిస్ట్రేషన్ కానీ, బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ కొరకు మార్చి 10వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించడానికి గడువు విధించడం జరిగిందన్నారు.కనుక బాలల సంరక్షణ కేంద్రాలుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్నవారు నిర్దేశించబడిన ప్రొఫార్మా లో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్ని కాపీలు జతచేసిన దరఖాస్తును ఈనెల 10వ తేదీ లోపు సంచాలకులు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధిబాలల సంక్షేమశాఖ, విజయవాడ, కార్యాలయానికి పంపవలెనన్నారు. దీనికి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్, చిరునామా, అర్హతలు, జతపరచాల్సిన డాక్యుమెంట్ల చెక్ లిస్టులు మొదలైనవాటిని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.తదుపరి సమాచారం కావలసిన యెడల, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి, వెంకటపతిరాజు, ప్రాంతీయ పరీవీక్షణ తనిఖీ అధికారి, విజయవాడ, ఎన్టిఆర్ జిల్లా, 9100045417 ని, ఆర్. రాజేష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, 9491063818 వారిని సంప్రదించాలన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు




భీమవరం మార్చి 7,( శ్రీ చక్ర )"మహిళల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే జీవితాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని, మహిళలు ఆత్మగౌరవంతో బ్రతికిన రోజు మహిళా సాధికారికత సాధ్యమవుతుందని, మహిళకు సాటి మహిళే తోడుగా నిలవాలని, మహిళలకు ఆపద కలిగితే మండల న్యాయ సేవా సంస్థను ఆశ్రయిస్తే ఉచిత న్యాయ సహాయాన్ని అందజేస్తామని" భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు సంస్థ చైర్మన్ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి. లక్ష్మి నారాయణ అన్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భీమవరంలోని అన్ని కోర్టుల మహిళా ఉద్యోగులతో 3వ అదనపు జిల్లా కోర్టు హాలు లో న్యాయమూర్తి లక్ష్మి నారాయణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. సంఘ సంస్కర్తలు రాజా రామ్మోహన్ రాయ్, వీరేశలింగం జీవిత విశేషాలు కలిగిన పుస్తకాలను న్యాయమూర్తి మహిళలకు అందజేసారు. వారి జీవితాల నుంచి స్ఫూర్తిని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్), ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకివీడు - దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం మార్చి 7,(శ్రీ చక్ర )శుక్రవారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 కు భూ సేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 భూ సేకరణకు సంబంధించిన వర్గీకరణ విషయంలో ఎన్ హెచ్-165 ఎలైన్మెంటుకు ఇవ్వవలసిన 3-ఏ భాగంగా భూమి వర్గీకరణ విషయంలో రెవెన్యూ రికార్డులను ఆధునికరించి, సంబంధిత నోటిఫికేషన్ దరిమెల భూమిని పరిశీలించాలన్నారు. ఈ భూమిలో ఉన్న కట్టడాలు, భూములు, చెట్లు, తదితరాలకు సంబంధించి వీడియోలు, ఫోటోలుతో కూడిన నిర్దిష్ట సమాచారాన్ని రికార్డు చేసుకోవాలన్నారు. 3-ఏ నోటిఫికేషన్ పబ్లికేషన్ తదుపరి ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు మరియు పబ్లికేషన్ చేసిన ధ్రువపత్రములును కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండు ఎక్విజిషన్ కు అందజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సదస్సుకు ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సంజీవ నాయుడు, భూ సేకరణ అధికారి జె.శివ శ్రీనివాసు, జిల్లా రిజిస్ట్రారు ఎల్.వెంకటేశ్వర్లు, జిల్లాసర్వే అధికారి కె.జాషువా, జిల్లా కలెక్టరేటు ల్యాండు సెక్షన్ సూపరింటెంటు సి.హెచ్. రవికుమార్, డిప్యూటీ తహశీల్దారు జి.కళ్యాణి, ఎన్ హెచ్ 165 పరిధిలోని ఏడు మండలాలు తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు విద్య తప్పనిసరి: డాక్టర్ కవిత.



రామచంద్రపురం, మార్చి 7(శ్రీచక్ర)సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని డాక్టర్ కవిత సూచించారు.ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా డాక్టర్. కవిత విచ్చేశారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ, మహిళలు తప్పనిసరిగా చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు చేసుకోకూడదని, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుని బలంగా ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. మహిళా - దినోత్సవ హేడుకుల్లో భాగంగా కళాశాల మహిళా సిబ్బందికి వివిధ రకాల సాంస్కృతిక, సాంప్రదాయ పోటీలను నిర్వహించారు. ముఖ్యంగా మెహిందీ పోటాల్లో విద్యార్థులు తమతమ ప్రతిభను కనబరిచారు. అలాగే కార్యక్రమంలో విద్యార్థినిలచే సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చక్కగా వస్త్రధారణ, అలంకరణ చేసు కుని వేదికపై నడుస్తూ చూపరులను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఒకే రంగు చీరలను ధరించి రావడం కార్యక్రమం మరింత అందాన్ని తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంతరించుకుంది .

# మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

**పశ్చిమగోదావరి జిల్లాలో మహిళలకు శుభాకాంక్షలు, బాలికలకు శుభాశీస్సులు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...**





భీమవరం మార్చి 7, (శ్రీ చక్ర)మహిళ అభివృద్ధి చెందితే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందినట్లేనని, బాలికలు విద్యలో రాణించడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు పయనించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక బివి రాజు పార్కు - డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన సంస్కృతిక వికాస కేంద్ర భవనంలో సహాయ సొసైటీ నిర్వాహకులు జిల్లెళ్ళ సత్య సుధామ, కృపానివాస్ సోషల్ సెర్వీసెస్ నిర్వహకురాలు మైలాబత్తుల జ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం ఒకరోజు ముందుగా జరుపుకునుట ఈ కార్యక్రమానికి హాజరు అగుట చాలా సంతోషంగా ఉందన్నారు. జాతి, సమాజం, కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో విజయకేతనం ఎగురువేస్తారని అన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ ఉ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్, అఖిలభారత శరీర అవయవదాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరు సీతామాలక్ష్మి సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయమని తెలిపారు. సమాజానికి మంచి సేవలు అందిస్తున్న సీతా మహాలక్ష్మికి సన్మానం చేయుట ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని, స్వీయ ఆత్మ రక్షణపై దృష్టి పెట్టడమే కాకుండా భద్రత, రక్షణ గురించి అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. మహిళలు, బాలికలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుని, బలంతో పాటు చురుకుదనం పెంపొందించు కోవడం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సమర్థ వంతంగా స్పందించడం ఎలాగో నేర్చుకోవాలని తెలిపారు. ఎన్నో చట్టాలు, హెల్ప్ లైన్ లు అందుబాటులో ఉన్నాయని, వాటి వివరాలు తెలుసుకోవాలన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆడపిల్లలు ఆత్మరక్షణ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. ప్రతి సమస్యని ఒంటరిగా ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఏ విధంగా ఆత్మస్థైర్యంతో ఉండాలో తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు గురించి ప్రణాళిక అమలు చేయటంలో భాగంగా చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చి మహిళలు, బాలికలుపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మహిళలు, బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్య వంతమైన జీవితాలను గడపాలని తెలిపారు. బాలికలు వారు కోరుకున్న చదువులు, ఆరోగ్యంతో పాటు రక్షణ కల్పిస్తే నవసమాజ నిర్మాణానికి పునాది పడుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపి ఎస్సి కార్పోరేషన్ జనరల్ మేనేజరు కె.సత్యవేణి, సహాయ సొసైటీ నిర్వాహకులు జిల్లెళ్ళ సత్య సుధామ, కృపానివాస్ సోషల్ సెర్వీసెస్ నిర్వహకురాలు మైలాబత్తుల జ్యోతి, సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి, దాసి సౌజన్య, జెస్టాల్లీ శోభితా, యం.ఆలిస్ మేరీ, కటికతల జయమణి, కుసుమ విజయ కుమారి మైలాబత్తుల విజయ కుమార్, ఎక్కువ సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో 15 వేలు జనరిక్ మందులు షాపుల ద్వారా ప్రజలకు రూ.7,500 కోట్ల రూపాయలు ఆదా.జనరిక్ మందులు షాపుల ఏర్పాటు ద్వారా యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలుకేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ...





భీమవరం: మార్చి 07,( శ్రీ చక్ర)శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఏదుట - కోపల్లె వారి కాంప్లెక్సులో షాపు నెంబరు 16 లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ( జనరిక్ మందులు షాపు) ను కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంయుక్తంగా సందర్శించారు. షాపులో ఉన్న అన్ని రకాల మందులను పరిశీలించి, ప్రతి రోజు వచ్చి మందులు కొనుక్కునే ప్రజలతో వారు మాట్లాడారు. జనరిక్ మందులు షాపుకు వచ్చి ప్రతిరోజుమందులుకొనుగోలుచేసుకునే ప్రజలు అభిప్రాయాల ను వెల్లడించారు. మందులు మంచి క్వాలిటిగా ఉంటున్నాయని, బాగా పనిచేస్తున్నాయనిబయట మార్కెటు కన్నా 80 శాతం డబ్బులు ఆదాయం అవుతుందని చెప్పడంతో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో భాగంగాఖర్చులనుతగ్గించడానికి, ప్రత్యేకించి నిరుపేదలు మరియు మధ్యతరగతి వర్గాల వారికి ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ద్వారా నాణ్యమైనమందులు కొనుగోలు ద్వారా 80 శాతం డబ్బు ఆదాఅవుతుందన్నారు.ఈపథకంద్వారా దేశంలో 15 వేల షాపులు ఉన్నాయని, మన ఆంధ్రప్రదేశ్ లో 280 షాపులు ఉన్నాయన్నారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా షాపుల సంఖ్య 25 వేలు పెంచుతామని, జనరిక్ మందుల షాపుల ద్వారా దేశంలో 7,500 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందన్నారు. మంచి బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసిన మందులు తక్కువ ధరలకు లభించడం వలన ప్రజల్లో అపోహలు అనుమానాలు ఉన్నాయని, వీటిని తొలగించడానికి ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనరిక్ షాపులు ఏర్పాటు కొరకు నిరుద్యోగ యువత ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని, అర్హతలను పరిశీలించి వెనువెంటనే షాపులు ఏర్పాటు చేసుకునుటకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. కిడ్నీ, లివరు, గుండె, కేన్సరు, అన్ని రకాల వ్యాధులకు రెండు వేలుకుపైగా మందులు దొరుకుతాయన్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబాలుతో పాటు ఉన్నత కుటుంబాలు వారు కూడా వినియోగించు కోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మంచి బ్రాండు ఉన్న కంపెనీలు తయారైన క్వాలిటీ మందులను కొనుగోలు చేసుకున్నట్లయితే బయట మార్కెటుతో పోల్చితే 100 రూపాయలు అయ్యేది కేవలం 20 రూపాయలకే మందులు కొనుక్కోవచ్చునన్నారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర షాపులు ఏర్పాటు చేసుకునుటకు యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. షాపులు ఏర్పాటుకు వివిధ బ్యాంకులు విరివిరిగా రుణాలు మంజూరు అవుతాయని, ప్రతిరోజు అమ్మకాలపై 20 శాతం కమిషను ద్వారా ఆదాయం వస్తుందని, ప్రతినెల ప్రోత్సాహం కింద 20 వేల రూపాయలు అందజేస్తామన్నారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద జనరిక్ షాపులు ద్వారా మందులు కొనుగోలు వలన కలిగే లాభాలు హోర్డింగ్స్, గోడ పత్రికలు ద్వారా ప్రచారాలు చేయిస్తామని, పేషెంట్లకు వారి బంధువులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి. భానూనాయక్,జిల్లా డ్రగ్ కంట్రోలరు అధికారి షేక్ అభిత్ ఆలీ,జనరిక్ షాపు నిర్వాహకులు జి.చంద్రసుధీర్, జి.రాధ,మందులు కొనుక్కునే ప్రజలు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్లో విలువలతో కూడిన విద్య అందించడం అభినందనీయం ...!

**జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా.**
**ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు.**








రామచంద్రపురం, మార్చి 7( శ్రీచక్ర)విలువలతో కూడిన విద్యను అందించడంలో మోడరన్ విద్యాసంస్థల కృషి అభినందనీయమని కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా. పేర్కొన్నారు.ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో ముచ్చిమల్లిలో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందజేయడానికి మోడరన్ విద్యాసంస్థలు నిత్యం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం డివైఈవో రామలక్ష్మణ మూర్తి మాట్లాడుతూ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి విశేషమైన కృషి చేసిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శనీయం అన్నారు. అలాగే ఎంఈఓ కె. వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో సంస్థను నడిపిస్తున్న ఘనత జి.వి.రావుకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే అంశాలను సీఐ వెంకటనారాయణ,అడిషనల్ ఎస్సై భుజంగరావులు ఈసందర్భంగా అభినందించారు. సిఐ మాట్లాడుతూ చిన్ననాటినుండి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఇక్కడ విద్యార్థులకు నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమం హైలైట్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఏబిసి ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడమే కాక, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భరోసాగా నిలుస్తూ,వారి ఉన్నతికి తోడ్పడేలా అకాడమిక్ ప్రణాళికతో ప్రతి విద్యా సంవత్సరం ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ మోడరన్ సుదీర్ఘ విద్యాప్రస్థానంలో లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా తీర్చిదిద్దడం గొప్ప ఆత్మసంతృప్తి ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడంలో మోడరన్ తనదైన ముద్రను కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిసి ప్రైమరీ స్టాఫ్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# స్పోర్ట్స్ న్యూస్

## చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు మ్యాట్ హెన్రీ డౌటే.. గాయంతో బాధపడుతున్న కివీస్ పేస్ బౌలర్



దుబాయ్: న్యూజిలాండ్ పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ ఆదివారం జరగనున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడేది అనుమానంగా ఉంది. లాహోర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. క్యాచ్ పట్టే తరుణంలో అతను కింద పడ్డాడు. ఆ సమయంలో అతని కుడి భుజానికి గాయమైంది. అయితే మ్యాట్ హెన్రీ త్వరగా కోలుకుంటాడని ఆశిస్తున్నట్లు కివీస్ కోచ్ గ్యారీ స్టీడ్ తెలిపారు. టోర్నీలో ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్‌గా హెన్రీ నిలిచాడు. అతను ఇప్పటి వరకు 10 వికెట్లు తీసుకున్నాడు. భారత్‌తో జరిగిన గ్రూపు మ్యాచ్‌లో అతను 5 వికెట్లు తీసుకున్న విషయం తెలిసిందే. భుజంపై పడడంతో ప్రస్తుతం మ్యాట్ ఇబ్బందిపడుతున్నాడని, ఒకవేళ అతను బౌలింగ్ చేయగలిగితే తమకు పాజిటివ్‌గా ఉంటుందని కోచ్ స్టీడ్ తెలిపారు. మ్యాచ్ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో ఆడేందుకు అతనికి అవకాశాలు కల్పిస్తామని, కానీ ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు. న్యూజిలాండ్ ఈ టోర్నీలో ఒకే మ్యాచ్ ఓడింది. భారత్ చేతిలోనే ఆ మ్యాచ్‌లో పరాజయం చవిచూసింది. అయితే ఆ మ్యాచ్‌లో హెన్రీ అద్భుతంగా బౌల్ చేశాడు. ఒకవేళ గాయపడ్డ హెన్రీ బరిలోకి దిగితే, అప్పుడు మ్యాచ్ రసవత్తరంగా మారే ఛాన్సు ఉంది.


## ఆపద్బాంధవుడు అక్షర్.. పదకొండేండ్ల వన్డేల్లో ఎంట్రీ ఇచ్చినా దక్కని గుర్తింపు!




దుబాయ్: పదకొండేండ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసినా ఏడాదిన్నర క్రితం వరకూ రవీంద్ర జడేజా నీడన మరుగున పడిపోయిన స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్.. ఇప్పుడు అతడి వారసుడిగా ఎదగడమే కాకుండా మిడిలార్డర్‌లో జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు. సాధారణంగా ఈ స్థానంలో అద్భుతమైన రికార్డు కలిగిన కేఎల్ రాహుల్‌ను వెనక్కి జరిపి మరీ అక్షర్‌ను ముందుకు పంపడం సాహసమే అయినప్పటికీ తనకు అప్పజెప్పిన బాధ్యతలకు అతడు వంద శాతం న్యాయం చేస్తున్నాడు. పంత్ వైఫల్యంతో టాపార్డర్‌లో ఎడమ చేతివాటం బ్యాటర్ లేకపోవడం జట్టు కూర్పును దెబ్బతీస్తున్న తరుణంలో మేనేజ్‌మెంట్.. ఆ సమస్యకు అక్షర్ రూపంలో చెక్ పెట్టేందుకు ఈ ప్రయోగం చేసింది. గత నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు.. 52, 41 నాటౌట్, 13తో మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆ అవకాశాన్ని రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. తాజాగా చాంపియన్స్ ట్రోఫీలోనూ అక్షర్.. అటు బంతితో పాటు బ్యాట్‌తోనూ అంచనాలకు మించి రాణిస్తూ మిడిలార్డర్ కష్టాలకు చెక్ పెడుతున్నాడు. వాస్తవానికి 2014లోనే భారత్ తరఫున వన్డేలలో ఎంట్రీ ఇచ్చిన అక్షర్‌కు జడేజా నీడలో సరైన గుర్తింపు రాలేదు. జడ్డూ లాగే స్లో లెఫ్టార్మ్ స్పిన్, లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేసే అక్షర్.. 2022లో వెస్టిండీస్‌తో బార్బడోస్‌లో జరిగిన మ్యాచ్‌తో తన బ్యాటింగ్ స్కిల్స్‌ను ప్రపంచానికి పరిచయం చేశాడు. ఆ మ్యాచ్‌లో అక్షర్.. 66 బంతుల్లో 3 బౌండరీలు, ఐదు భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. వన్డేలలో అతడికి అదే తొలి అర్ధ సెంచరీ. ఈ ఇన్నింగ్స్‌తోనే తాను ఫినిషర్ కాగలనన్న ధైర్యం వచ్చిందని అక్షర్ గతంలో ఓసారి వ్యాఖ్యానించాడు. దీంతో గతేడాది శ్రీలంకతో వన్డే సిరీస్‌లోనే అక్షర్.. ఐదో స్థానానికి ప్రమోట్ అయ్యాడు. ఆ సిరీస్‌లో 33, 44 స్కోర్లతో ఫర్వాలేదనిపించాడు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో అగ్రెసివ్ బ్యాటింగ్‌తో అతడు ఆడిన తీరుకు కోచ్ గంభీర్, సారథి రోహిత్ ఫిదా అయ్యారు. రాహుల్‌ను వెనక్కి నెట్టడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చినా వాటిని లెక్కచేయకుండా అక్షర్‌ను ప్రమోట్ చేసి విమర్శలకు ఆటతీరుతోనే చెక్ పెడుతున్నారు. చాంపియన్స్ ట్రోఫీ తొలి రెండు మ్యాచ్‌లలో పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినప్పటికీ న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో 30 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన తరుణంలో శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి అక్షర్ భారత ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. రోహిత్, గిల్, కోహ్లీ వంటి స్టార్ బ్యాటర్లు విఫలమైన చోట.. కీలకమైన 42 పరుగులు చేసి శ్రేయాస్‌తో ఐదో వికెట్‌కు 98 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంతో భారత్ 249 పరుగుల పోరాడే స్కోరును సాధించింది. బ్యాట్‌తో మెరిసిన అక్షర్.. ఆ తర్వాత బంతితో 10 ఓవర్లలో 32 పరుగులే ఇచ్చి తన స్పెల్‌లో లాస్ట్ బాల్‌కు ప్రమాదకర కేన్ విలియమ్సన్‌ను ఔట్ చేశాడు. విలియమ్సన్ అప్పటికే 81 పరుగులు చేసి ఆ జట్టును విజయపథం వైపు నడిపిస్తుండగా అక్షర్ అతడిని ఔట్ చేయడంతో మ్యాచ్ భారత్ వైపు మళ్లింది. వరుణ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో అక్షర్ ప్రదర్శనను ఎవరూ పట్టించుకోలేదు. ఇక సెమీస్‌లో ఆస్ట్రేలియాతోనూ అక్షర్ ఆల్‌రౌండ్ షోతో టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## సునీల్ ఛెత్రి యూటర్న్.. మళ్లీ మైదానంలోకి ఫుట్‌బాల్ కింగ్!

భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి మళ్లీ టీమిండియా జెర్సీలో మెరవనున్నాడు. తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ఈ ఫుట్‌బాల్ కింగ్ ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'సునీల్ ఛెత్రి జట్టులోకి తిరిగొచ్చాడు. భారత ఫుట్‌బాల్ దిగ్గజం, కెప్టెన్ సునీల్ ఛెత్రి మార్చిలో ఫిఫా మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు'అని ఏఐఎఫ్ఎఫ్ తమ సోషల్ మీడియా ఖాతాల్లో పేర్కొంది. 40 ఏళ్ల సునీల్ ఛెత్రి గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ కెరీర్‌కు వీడ్కోలు పలికినా.. ఇండియన్ సూపర్ లీగ్‌లో కొనసాగుతున్నాడు. తాజా సీజన్‌లో అతను 12 గోల్స్ నమోదు చేశాడు. భారత ఆటగాళ్లలో అత్యధిక గోల్స్ నమోదు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. గతేడాది దారుణంగా విఫలమైన బెంగళూరు ఎఫ్‌సీ.. సునీల్ ఛెత్రి అసాధారణ ప్రదర్శనతో ఈ సారి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న సునీల్ ఛెత్రి ఏఐఎఫ్ఎఫ్ విజ్ఞప్తి మేరకు రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంపై భారత ఫుట్‌బాల్ వర్గాల్లో భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు సునీల్ ఛెత్రి నిర్ణయాన్ని సమర్థిస్తే.. మరికొందరు తప్పుబడుతున్నారు. యువ ఆటగాళ్లకు అవకాశాలు దక్కయని, ఇంకెన్నాళ్లు సునీల్ ఛెత్రిపైనే టీమిండియా ఆధారపడుతుందని విమర్శిస్తున్నారు. ప్రతిభ కలిగిన ఆటగాళ్లను తయారు చేయడంలో ఏఐఎఫ్ఎఫ్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2005లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లోకి అరంగేట్రం చేసిన సునీల్ ఛెత్రీ.. 151 మ్యాచ్‌ల్లో 94 గోల్స్ నమోదు చేశాడు. ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో,(217 మ్యాచ్‌ల్లో 135 గోల్స్) లియోనల్ మెస్సీ (191 మ్యాచ్‌ల్లో 112 గోల్స్) మాత్రమే ఛెత్రీ కంటే ముందున్నారు. భారత్.. ఈ నెల బంగ్లాదేశ్, మాల్దీవులతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లతోనే సునీల్ ఛెత్రి రీఎంట్రీ ఇవ్వనున్నాడు.



## మెరిసిన హేలి మాథ్యూస్.. ఓటముల్లో యూపీ వారియర్స్ హ్యాట్రిక్

హేలీ మాథ్యూస్ అద్భుతమైన హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కారణంగా హర్మన్ ప్రీత్ నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ డబ్ల్యూపీఎల్ 16వ మ్యాచ్ లో యూపీ వారియర్స్ ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. బౌలింగ్ లో అమేలియా కెర్, బ్యాటింగ్ తో హేలీ మాథ్యూస్ రాణించడంతో యూపీ వారియర్స్ ను ఓడించి ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. ముంబై జట్టు 6 మ్యాచ్ ల్లో 4 విజయాలతో రెండో స్థానానికి చేరుకోగా.. పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో ఉన్న యూపీ ఓటముల్లో హ్యాట్రిక్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 150 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ముంబై ఇండియన్స్ 18.3 ఓవర్లలో 4 వికెట్లకు 153 పరుగులు చేసి మ్యాచ్ ను గెలుచుకుంది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇండియన్స్ తరఫున హేలీ మాథ్యూస్ 46 బంతుల్లో 68 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. నాట్ సీవర్ 23 బంతుల్లో 37 పరుగులు చేసింది. ఈ ఇద్దరి బలమైన ఇన్నింగ్స్ కారణంగా ముంబై 151 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. యూపీ తరఫున గ్రేస్ హారిస్ 2 వికెట్లు పడగొట్టగా.. చినెల్లే హెన్రీ, క్రాంతి గౌడ్ తలో వికెట్ పడగొట్టారు. ముంబైపై యూపీ తరఫున బ్యాటింగ్ లో జార్జియా వాల్ హాఫ్ సెంచరీ చేసింది. ఈ మ్యాచ్ లో జార్జియా వాల్ 55 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ కు దిగిన యూపీ వారియర్స్ జట్టు తరఫున జార్జియా వాల్(55), గ్రేస్ హారిస్(28)లు శుభారంభం అందించారు. అనంతరం క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో యూపీ వారియర్స్ భారీ స్కోరు చేయలేకపోయింది. ఒక వైపు వికెట్లు కోల్పోతున్నా యూపీ వారియర్స్ కెప్టెన్ దీప్తి శర్మ నిలదొక్కుకుంది. దీప్తి 25 బంతుల్లో రెండు ఫోర్లతో 27 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచింది. సోఫీ ఎక్లెస్టోన్ 11 బంతుల్లో మూడు ఫోర్లతో 16 పరుగులు చేసింది. ముంబై బౌలర్లలో అమేలియా కెర్ ఐదు వికెట్ల ఘనత సాధించగా.. హేలీ రెండు పికెట్లు పడగొట్టింది. నాట్ సీవర్, పరుణిక తలో వికెట్ సాధించారు.

## కివీస్ బౌలర్ల ప్రధాన టార్గెట్ అతడే.. మాజీ క్రికెటర్



ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ తుది దశకు చేరుకుంది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడనుంది. టోర్నీ లీగ్ దశలో న్యూజిలాండ్‌ను ఓడించిన భారత్.. అదే జోరును ఫైనల్‌లోనూ చూపించి కప్ సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతుంటే.. తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకొని కప్ సాధించాలని కివీస్ భావిస్తోంది. ఈ మ్యాచ్‌లో తమ అభిమాన జట్టు విజయం సాధించాలని ఇరు దేశాల అభిమానులు తెగ ఆరాటపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో భారత జట్టు గురించి మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మ్యాచ్‌లో భారత్‌కి ఎక్స్ ఫ్యాక్టర్ శ్రేయస్ అయ్యర్ అని ఆయన పేర్కొన్నారు. అయ్యర్‌తో పాటు ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ కూడా మ్యాచ్‌కి కీలకం కాబోతున్నాడని అంచనా వేశారు. మొత్తానికి న్యూజిలాండ్ బౌలర్ల టార్గెట్ చేసేది మాత్రం శ్రేయస్‌నే అని ఆకాశ్ పేర్కొన్నారు. అందుకు కారణం కూడా చెప్పారాయన "న్యూజిలాండ్‌పై కేవలం ఒకసారి మాత్రమే శ్రేయస్ 30 కంటే తక్కువ పరుగులు చేశాడు.. కానీ ప్రతీసారి అతను బాగానే రాణించాడు. కాబట్టి ఈసారి అతన్ని ఎక్కువగా టార్గెట్ చేయొచ్చు ముఖ్యంగా శ్రేయస్ స్పిన్‌ని బాగా ఆడుతాడు కదా.. అందుకే అతన్ని తొందరగా పెవిలియన్ పంపేందుకు స్పిన్ బౌలర్లు ప్రయత్నిస్తారు" అని ఆకాశ్ అభిప్రాయపడ్డారు.

## రోహిత్ శర్మ కీలక నిర్ణయం.. ఫైనల్ మ్యాచ్ తర్వాత..




ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు దిగ్విజయంగా ఫైనల్స్ వరకూ వెళ్లింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఐసీసీ నిర్వహించిన నాలుగు ప్రధాన ఈవెంట్ల ఫైనల్స్‌కు చేరింది ఇండియా. కాగా, ఫైనల్స్‌తో న్యూజిలాండ్‌తో తలపడనుంది రోహిత్ సేన. అయితే ఈ మ్యాచ్ తర్వాత రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతాకి ఏడాది టి-20 ప్రపంచకప్ విజయం తర్వాత రోహిత్ శర్మ ఆ షార్మకి గుడ్‌బై చె?పేశాడు. అయతే న్యూజిలండ్‌తో జరిగే ఫైనల్ తర్వాత రోహిత్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని అనుకుంటున్నాడట. కేవలం ఓ ఆటగాడిగా మాత్రమే జట్టులో కొనసాగలని అతను భావిస్తున్నాడట. ఈ విషయంపై అతను చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. మరి దీనిపై అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఎదురుచూడాలి.

## 21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ పోటీలు షురూ.. ప్రారంభించిన సీపీ సీవీ ఆనంద్

బంజారాహిల్స్, మార్చి 7: హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్, జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ఆధ్వర్యంలో 21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ క్లబ్‌లో ప్రారంభం అయ్యాయి. నగర పోలీస్ కమిషనర్ సీవీ అనంద్ ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 425 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు 21 ఏళ్ల క్రితం హైద్రాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రారంభించమన్నారు. ప్రస్తుతం దేశంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు వచ్చి ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఇలాంటి టోర్నమెంట్స్ స్థానిక ఆటగాళ్లకు మంచి అనుభవం వస్తుందన్నారు. హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఇలాంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. తాను అండర్ 19 జట్టుకు ఆడుతున్నపుడు ఉన్న స్నేహితులు కూడా ప్రస్తుతం టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి, కార్యదర్శి కిలారు రాజేశ్వర్ రావు, హోటా అధ్యక్షుడు నంద్యాల నరసింహా రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది పాతతరం టెన్నిస్ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.




# ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?



ఉల్లికాడలు, వీటిని స్ప్రింగ్ ఆనియన్స్ లేదా గ్రీన్ ఆనియన్స్ అని కూడా అంటారు. ఇవి వంటకాలకు ప్రత్యేక రుచిని ఇవ్వడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. ఉల్లికాడల్లో విటమిన్లు, ఖనిజాలు , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఉల్లికాడల వలన కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు చూద్దాం.. 1. రోగనిరోధక శక్తిని పెంచుతాయి: ఉల్లికాడల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి చాలా అవసరం. విటమిన్ సి శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" 2. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి రక్తపోటును తగ్గించడానికి మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఉల్లికాడల్లోని ఫోలేట్లు హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి, ఇది గుండె జబ్బులకు ఒక ప్రమాద కారకం."ఎసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా? హోమ్ రెమెడీస్‌తో ఇలా ట్రై చేయండి!" 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. 4. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణ:"కుంకుడు కాయలతో తలస్నానం చేస్తున్నారా? " ఉల్లికాడల్లో క్రోమియం ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్రోమియం ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అవసరం. 5. క్యాన్సర్ నివారణకు సహాయపడతాయి: ఉల్లికాడల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. 6. ఎముకలను బలపరుస్తాయి: ఉల్లికాడల్లో విటమిన్ కె మరియు కాల్షియం ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. విటమిన్ కె ఎముకల సాంద్రతను పెంచడంలో సహాయపడుతుంది మరియు కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. 7. కంటి ఆరోగ్యం: ఉల్లికాడల్లో విటమిన్ ఎ ఉంటుంది, ఇది కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరుస్తుంది మరియు వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 8. చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఉల్లికాడల్లో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఉపయోగించే విధానం: ఉల్లికాడలను అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. వాటిని సలాడ్లలో, సూప్‌లలో, కూరలలో, ఇతర వంట కాలలో ఉపయోగించవచ్చు. వాటిని పచ్చిగా లేదా వండిన తర్వాత తినవచ్చు.అయితే కొంతమందికి ఉల్లికాడలు అలెర్జీని కలిగించవచ్చు. అలెర్జీ లక్షణాలు ఉంటే, వాటిని తీసుకోవడం మానేయాలి. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# ఎసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా? హోమ్ రెమెడీస్‌తో ఇలా ట్రై చేయండి!



ఎసిడిటీ అనేది తరచూ చాలా మందిని బాధించే ఒక సాధారణ ఆరోగ్య సమస్య. కడుపులో అధికంగా ఆమ్లం ఉత్పత్తి అయినప్పుడు, గుండెల్లో మంట, పుల్లటి తేన్పులు, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది ఎక్కువగా అవుట్‌డోర్ ఫుడ్, జంక్ ఫుడ్, లేదా ఎర్ర మసాలా పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల సంభవిస్తుంది. అయితే, ఎసిడిటీని తగ్గించడానికి హోమ్ రెమెడీస్ అనేవి చాలా ఉపయుక్తంగా ఉంటాయి. ఇవి సులభంగా లభిస్తాయి మరియు ఆహార అలవాట్లలో చిన్న మార్పులతో ఎసిడిటీ సమస్యను నియంత్రించవచ్చు. 1. చల్లటి పాలు: పాలలో కాల్షియం ఉంటుంది, ఇది కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడానికి సహాయపడుతుంది. ఎసిడిటీగా ఉన్నప్పుడు ఒక గ్లాసు చల్లటి పాలు తాగితే తక్షణ ఉపశమనం లభిస్తుంది. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" 2. అరటిపండు: అరటిపండులో సహజ యాంటాసిడ్లు ఉంటాయి, ఇవి కడుపులోని ఆమ్లాన్ని తగ్గిస్తాయి. ప్రతిరోజు ఒక పండిన అరటిపండు తినడం వల్ల ఎసిడిటీని నివారించవచ్చు. 3. కొబ్బరి నీరు: కొబ్బరి నీరు ఎసిడిటీని తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడమే కాకుండా, శరీరానికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది. 4. తులసి ఆకులు: తులసి ఆకుల్లో ఉండే ఔషధ గుణాలు ఎసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని తులసి ఆకులను నమలడం లేదా తులసి ఆకుల టీ తాగడం వల్ల ఉపశమనం పొందవచ్చు. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " 5. అల్లం: అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . ఎసిడిటీని తగ్గిస్తుంది. అల్లం టీ తాగడం లేదా భోజనంలో అల్లాన్ని ఉపయోగించడం మంచిది. 6. సోంపు గింజలు: సోంపు గింజలు జీర్ణక్రియకు సహాయపడతాయి . ఎసిడిటీని తగ్గిస్తాయి. భోజనం తర్వాత కొన్ని సోంపు గింజలు నమలడం వల్ల ప్రయోజనం ఉంటుంది. 7. మజ్జిగ: మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కడుపులోని ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. భోజనం తర్వాత మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీని నివారించవచ్చు. "కుంకుడు కాయలతో తలస్నానం చేస్తున్నారా? " 8. జీలకర్ర నీరు: జీలకర్ర నీరు కడుపులోని ఆమ్లాన్ని తటస్థీకరించడానికి సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ జీలకర్ర వేసి మరిగించి, చల్లార్చి తాగాలి. 9. యాపిల్ సైడర్ వెనిగర్: యాపిల్ సైడర్ వెనిగర్ కడుపులోని జీర్ణ స్థాయిని సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగాలి. 10. ఆహార నియమాలు: నూనె , మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాలకు దూరంగా ఉండాలి. సమయానికి భోజనం చేయాలి . ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఆల్కహాల్ , ధూమపానం మానుకోవాలి. పుల్లటి పండ్లు, సిట్రస్ పండ్లను తక్కువగా తీసుకోవాలి. ఎక్కువ నీరు త్రాగాలి. ఈ హోం రెమెడీస్‌తో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం కూడా చాలా ముఖ్యం. సమస్య తీవ్రంగా ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా?

వింటే భారతం వినాలి.. తింటే గారెలు తినాలి అనేది తెలుగు భాష ఆవిర్భవించినప్పటి నుంచి ఉన్న సామెత. మహాభారతం ఎంత బాగుంటుందో తినడానికి మినపగారెలు కూడా అంతే బాగుంటాయి. వాటి రుచి వేరు. మహా కవులు, రచయితలెందరో తమ భార్యలను మినప గారెలు చేసిపెట్టమని వేడుకున్నవారే. అంతటి మహానుభావులే ఆ గారెలకు దాసులయ్యారు. వీటిని కొబ్బరి పచ్చడితో కలిపి తింటే మరింత రుచికరంగా ఉంటుంది. వీటితోపాటు పుదీనా పచ్చడి, నారింజ పచ్చడి కూడా గారెలకు బాగా సరిపోతుంది. మినప గారెల ఆరోగ్య ప్రయోజనాలు మినప పప్పును బాగా నానబెట్టిన తర్వాత మెత్తగా రుబ్బాలి. బాండీలో వీటిని వేయడానికి ముందు పిండితో కొంచెం ఉప్పు, కారప్పొడి కలపాలి. నూనెలో బంగారు రంగు వచ్చే వరకు వేయాలి. మినప పప్పు ప్రోటీన్‌కు మంచి మూలం. ప్రోటీన్ శరీరానికి బలం ఇచ్చి కండరాల నిర్మాణానికి సహాయపడుతుంది. అంతేకాదు.. జీవక్రియను మెరుగుపరుస్తుంది. గారెలు ఫైబర్‌తో ఉండటంవల్ల మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. మినప పప్పులో విటమిన్లు, ఖనిజాలు, ఇనుము పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతను నివారించడానికి ఇనుము సహాయపడుతుంది.''రెడ్ వైన్ తాగటం మంచిదా.. కాదా? తప్పక తెలుసుకోవాల్సిందే!" గుండె ఆరోగ్యంగా ఉంటుంది మినప పప్పులోని ఫైబర్, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పప్పులోని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి తోడ్పడుతుంది. వీటిల్లో రకరకాల గారెలు కూడా ఉన్నాయి. సాధారణంగా మనం ఇంట్లో వేసుకునే గారెలు కాకుండా ఉల్లిపాయ మినప గారెలు, పచ్చిమిరపకాయ గారెలు, కరివేపాకు గారెలు.. ఇలా రకరకాల గారెలు ఉంటాయి. తినడానికి గారెలు మాత్రం ఆరోగ్యకరమైన ఎంపిక అవడమే కాకుండా మన ఆహారంలో ఒక భాగం చేసుకుంటే ఎంతో ఆరోగ్యవంతంగా ఉండొచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ప్రతిరోజు కనీసం రెండు గారెలు తినండి.



# బరువు తగ్గి స్లిమ్ గా కనిపించాలా? సూపర్ డ్రింక్.. వందశాతం రిజల్ట్!



ఊబకాయం ఇప్పుడు ప్రతి ఒక్కరిని పీడిస్తున్న సమస్య. ఊబకాయం ఒకటి చాలు మనకు గంపగుత్తగా అనారోగ్య సమస్యలను తీసుకురావడానికి.. ఊబకాయంతో ఎవరైతే బాధపడతారో వారికి మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలంటే ఈ ద్రావణం తీసుకోండి అయితే బరువు తగ్గడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గని వారు ప్రతి రోజు ఉదయం వేడి నీళ్లలో ఒక పదార్థాన్ని కలుపుకొని తాగితే ఈజీగా బరువు తగ్గుతారు. మన బరువును తగ్గించి మనల్ని స్లిమ్ చేసే ఆ అద్భుతమైన ద్రావణం ఏమిటి? దానిని ఏ విధంగా తీసుకుంటే మనం బరువు తగ్గుతాము? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" బరువు తగ్గటానికి సహజ మార్గాలే బెస్ట్ బరువు తగ్గడానికి ప్రయత్నం చేసే సమయంలో సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. సహజ మార్గాల ద్వారా బరువు తగ్గడం, కొద్ది కొద్దిగా బరువు తగ్గడమే మంచిది అని చాలామంది నిపుణులు చెబుతారు. బరువు తగ్గడానికి మొదట తక్కువ క్యాలరీల ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తారు. అంతే కాదు కొన్ని శక్తివంతమైన పానీయాలు తాగడం వల్ల కూడా బరువు తగ్గవచ్చునని చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ తో అధిక బరువుకు చెక్ ఇక అటువంటి పానీయాల విషయానికి వస్తే వాటిల్లో ముఖ్యంగా చెప్పదగింది యాపిల్ సైడర్ వెనిగర్. ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ ను ప్రతిరోజు మనం ఉదయం గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. మనం త్వరగా బరువు తగ్గాలంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని సుమారు 20 మిల్లీలీటర్ల యాపిల్ సైడర్ వెనిగర్ తో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేస్తే డేంజర్ ... జాగ్రత్త ఇది మాత్రమే కాకుండా భోజనానికి 15 నిమిషాలు ముందు కూడా ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకుంటే ఇది మన ఆహారం జీర్ణం కావడానికి దోహదం చేస్తుంది. అయితే బరువు తగ్గుతామని ఆపిల్ సైడర్ వెనిగర్ ను తరచూ తీసుకుంటే మాత్రం అనవసరమైన అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పరిమిత మోతాదులో ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవడం వల్ల ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. "రెడ్ వైన్ తాగటం మంచిదా.. కాదా? తప్పక తెలుసుకోవాల్సిందే!" యాపిల్ సైడర్ వెనిగర్ తో ప్రయోజనాలు ఇలా అనవసరమైన అనారోగ్యకరమైన ఆహారాన్ని నిరోధిస్తుంది. ఇది మన శరీరంలో అదనపు కేలరీలు తీసుకోకుండా కాపాడుతుంది. మన కొవ్వును కరిగిస్తుంది. వేగంగా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ మన శరీరంలో జీవక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ క్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఆహారం నుండి పోషకాలను గ్రహించడంలోనూ సహాయం చేస్తుంది. కనుక ప్రతిరోజు క్రమం తప్పకుండా పరిమిత మోతాదులో యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే బరువు తగ్గి స్లిమ్ గా కనిపిస్తారు.

# బిస్కెట్లు తినే అలవాటుంటే నేరుగా పైకే!

బిస్కెట్లు అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన చిరుతిండి. ఈ రుచికరమైన చిరుతిండి ఆరోగ్యానికి ఎంతో హానికరం అనే విషయం చాలామందికి తెలియదు. బిస్కెట్లు తినే అలవాటు ఉండటంవల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల బిస్కెట్లలో కేలరీలు అధికంగా ఉంటాయి. ఇవి మనం రోజువారీ తీసుకోవాల్సిన కేలరీల కంటే ఎక్కువగా ఉండి శరీరంలో కొవ్వు పెరిగి, ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. కెమికల్స్ కలుపుతారు బిస్కెట్లలో చక్కెర అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచి, దయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తీవ్రంగా పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో హానికరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. బిస్కెట్లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మంచిది. ఫైబర్ తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల మలబద్ధకం వస్తుంది. చాలా బిస్కెట్లలో కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. బిస్కెట్లలో అనేక రకాల రసాయనాలు కలుపుతారు. ఎన్ని నెలలు గడిచినా ముక్కిపోయిన వాసన రాకుండా ఉండేందుకు, అలాగే కరకరలాడుతూ ఉండేందుకు, రుచిగా ఉండేందుకు.. ఇలా దాదాపుగా ఆరు నుంచి ఎనిమిది వరకు రసాయనాలు కలుపుతారని, వాటిని తినకపోతే వచ్చే నష్టమేమీ ఉండదని వైద్యులు చెబుతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట "వేగంగా బరువు తగ్గేందుకు వాటర్ థెరపీ.. ఇలా ట్రై చెయ్యండి!" పళ్లు పాడవుతాయి బిస్కెట్లలో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బిస్కెట్లలో ఉండే చక్కెర దంతాలపై పేరుకుపోయి, దంతాలు పాడవడానికి కారణమవుతుంది. కొంతమందికి బిస్కెట్లలో ఉండే కొన్ని పదార్థాలవల్ల అలర్జీ వస్తుంది. బిస్కెట్లు తరచూ తినడం వల్ల బరువు పెరుగుతారు. బిస్కెట్లు తినాలనుకుంటే తక్కువ మొత్తంలో తినాలి. చక్కెర, కొవ్వు, సోడియం తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన బిస్కెట్లను ఎంచుకోండి. బిస్కెట్లకు బదులుగా పండ్లు, కూరగాయలు, గింజలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం అన్నింటికంటే ఉత్తమం. బిస్కెట్లు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి వీటిని ఎంత తక్కువగా తీసుకుంటే అంత మేలు. ఆరోగ్యకరమైన జీవనశైలి కావాలంటే బిస్కెట్లను మానివేయాలి.





# సినిమా



# రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!



ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృధ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటిది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

# వార్ 2 కన్ఫ్యూజన్.. మ్యాటరేంటీ?



యశ్ రాజ్ ఫిలింస్ ప్రొడక్షన్‌లో రూపొందుతున్న వార్ 2 సినిమాపై ఊహాగానాలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయి. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్, యాష్ రాజ్ స్పై యూనివర్స్‌లో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్. కానీ సినిమా స్టార్ట్ అయ్యి నెలలు గడుస్తున్నా కూడా ఇంకా సరైన అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమా తాలూకు అంచనాలు కాస్త కన్ఫ్యూజింగ్‌గా మారాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌లో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకున్నట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. బ్రహ్మాస్త్ర డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే అంత సవ్యంగా సాగుతోంది అనుకున్న సమయానికి ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా కొన్ని కీలక సన్నివేశాల పట్ల అసంతృప్తిగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ఫలితంగా, సినిమా టేకింగ్‌లో కొన్ని మార్పులు చేయాల్సి రావడంతో, ముఖ్యమైన సన్నివేశాలను మళ్లీ షూట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ ఇప్పటికే హృతిక్‌తో కలిసి ఓ సాంగ్ షూట్ చేస్తున్నారు. కానీ తాజాగా, కొన్ని రీషూట్స్ కారణంగా ఆయన డేట్స్‌ను మరింత పొడిగించాల్సి ఉంటుందని టాక్ వినిపిస్తోంది. అయితే, దీనికి పూర్తి భిన్నంగా మరొక సమాచారం వెలుగు చూస్తోంది. నిజానికి ఆదిత్య చోప్రా అయాన్ ముఖర్జీ పనితీరుపై పూర్తిగా సంతృప్తిగా ఉన్నారని, ఈయన దర్శకత్వంలో పఠాన్ 2 ప్లాన్ చేస్తున్నారని బాలీవుడ్ వర్గాల్లో ఊహాగానాలు ఉన్నాయి. అంటే, వార్ ప్రస్తుతం ఓ స్ట్రాంగ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతుండటమే కాకుండా, హాలీవుడ్ స్థాయిలో విజువల్స్‌తో రావొచ్చన్న అంచనాలు ఉన్నాయి. కానీ రెండు వేరే వేరే కథనాలు రావడంతో అసలు సినిమా మేకింగ్ ఎలా సాగుతోందనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఎన్టీఆర్ మాత్రం ఈ సినిమాపై పూర్తి ఫోకస్ పెట్టి ఉన్నాడు. 'దేవర' పార్ట్ 1 షూటింగ్ కంప్లీట్ చేసిన తర్వాత పూర్తి స్థాయిలో వార్ 2 టీంకు డేట్స్ ఇచ్చారు. అయితే, అనుకున్న షెడ్యూల్ కంటే ఈ ప్రాజెక్ట్ మరింత సుదీర్ఘంగా మారుతుండటంతో, ఎన్టీఆర్ తర్వాతి ప్రాజెక్టులు దెబ్బతినే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కొరటాల శివ 'దేవర 2'కు సంబంధించి ఎన్టీఆర్ డేట్స్ ఆలస్యం కావొచ్చన్న టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. అయితే చింఖీ 2 ఆలస్యమైతే సినిమా బడ్జెట్ పెరిగే అవకాశముంది. ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూట్‌కి ఇది కీలకమైన సినిమా కాబట్టి, సక్సెస్ అయితే పాన్ ఇండియా మార్కెట్‌లో ఎన్టీఆర్ క్రేజ్ మరో స్థాయికి వెళ్లడం ఖాయం. కానీ సినిమా వాయిదా పడితే పబ్లిసిటీ దెబ్బతినే ప్రమాదముంది. ఇప్పటికే బాలీవుడ్ సినిమాలు అనుకున్న టైమ్‌కి రావడం కష్టంగా మారుతోంది. చింఖీ 2 ఆగస్ట్ 14న విడుదల అవుతుందా? లేదా వాయిదా పడుతుందా? అనేది ప్రేక్షకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ప్రియాంక చోప్రా 4 లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల అమ్మకం

గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా జోనాస్ భర్త నిక్ జోనాస్ తో కలిసి అమెరికాలో నివశిస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ సినిమాల్లో నటిస్తూనే, ప్రస్తుతం భారతీయ సినిమాల్లో నటించేందుకు ముంబైలో అడుగుపెట్టింది. ఇటీవల హైదరాబాద్ లో తన తాజా సినిమా చిత్రీకరణ కోసం బస చేసింది. మహేష్ - రాజమౌళి కాంబినేషన్ లోని ఎస్.ఎస్.ఎం.బి 29 చిత్రంలో పీసీ నటిస్తోంది. ఈ సినిమా షూటింగుల కోసం జక్కన్న టీమ్ తో బిజీగా ఉంది పీసీ.ఇంతలోనే ప్రియాంక చోప్రా తన ముంబై ఆస్తుల అమ్మకం గురించిన సమాచారం అందింది. ముంబైలోని అంధేరి వెస్ట్‌లోని నాలుగు హై ఎండ్ అపార్ట్‌మెంట్‌లను మొత్తం రూ.16.17 కోట్లకు సేల్ చేసిందని ప్రఖ్యాత 'ఇండెక్స్‌ట్యాప్' వివరాలు వెల్లడిస్తున్నాయి. లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉన్న భారీ భవంతిలో 18వ అంతస్తులో రెండు ఫ్లాట్లు, 19వ అంతస్తులో ఒక ఫ్లాట్ ని కలిపి విక్రయించారని తెలుస్తోంది. 18వ అంతస్తులోని 1,075 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్‌ను రూ.3.45 కోట్లకు అమ్మేశారు. ఒక పార్కింగ్ స్థలం సహా ఈ అపార్ట్ మెంట్ కోసం రూ.17.26 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. అదే అంతస్తులో మరో 885 చదరపు అడుగుల యూనిట్ రూ.2.85 కోట్లు పలికగా, రూ.14.25 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. మూడో అపార్ట్ మెంట్ ధర సుమారు 9కోట్లు ఉంటుందని సమాచారం. ఓవరాల్ గా మూడు అపార్ట్ మెంట్లు కలిపి 16.17 కోట్లు పలికాయి.





# ఆల్ ది బెస్ట్ చెప్పి ఆ హీరో సైడైపోయాడా?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో అట్లీ ప్రాజెక్ట్ దాదాపు లాక్ అయినట్లే. ముందుగా ఈ సినిమానే పట్టాలెక్కుతుందని సమాచారం. రెగ్యులర్ షూటింగ్ సమ్మర్ తర్వాత మొదలవుతుందా? వేసవి తో సంబంధం లేకుండా సెట్స్ కి వెళ్తారా? అన్నది చూడాలి. అయితే బన్నీతో అట్లీ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇదే స్టోరీని అట్లీ బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ తో తీస్తున్నాడనే ప్రచారం జరిగింది. ఇందులో సూపర్ స్టార్ రజనీకాంత్ కోసం ప్రయత్నిస్తున్నారని..కానీ ఆయన డేట్లు కుదడం లేదని, ఈ క్రమంలో సల్మాన్ పై భారీ బడ్జెట్ పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని అందుకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని బాలీవుడ్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. అయితే రెండు రోజుల క్రితమే అట్లీ ముంబైలో ని సల్మాన్ ఖాన్ ని నేరుగా కలిసి క్షమాపణలు తెలియజేసాడుట. వచ్చే ఏడాది ఇద్దరం కలిసి సినిమా చేద్దామని అట్లీ చెప్పాడుట. దీంతో సల్మాన్ ఖాన్ ఆ విషయాన్ని అంతే పాజిటివ్ గా తీసుకుని అట్లీతో సరదాగా మాట్లాడారుట. బన్నీసినిమాకు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పినట్లు సమాచారం. దీంతో బన్నీ-అట్లీ సినిమా కన్ఫమ్ అయింది అనడానికి ఇదో రకమైన ఆధారం. బన్నీ తదుపరి సినిమా విషయంలో క్లారిటీ ఈ నెలాఖరుకల్లా వచ్చేస్తుందని బన్నీ వాస్ చెప్పిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసమే బన్నీ స్పెషల్ ట్రైనింగ్ కూడా ముగించుకుని వచ్చాడని ఇప్పటికే మీడియాలో వార్త లొస్తున్నాయి. అయితే బన్నీ- సల్మాన్ తో తీయాలనుకున్నది ఒకే సబ్జెక్టా? అది వేరు? ఇది వేరా? అన్నది కూడా తెలియాలి. ఈ కాంబినేషన్ లో సినిమా అనే ప్రచారంతోనే అంచనాలు ఒక్కసారిగా పీక్స్ కి చేరిన సంగతి తెలిసిందే.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**